క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: జిల్లా కేంద్రంలో 11 కేవీ విద్యుత్ లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏడీఈ నవీద్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దారుషాషాకాలనీ, భారత్‌గ్యాస్ ఏరియా, శంస్‌నగర్, ప్రభుత్వ ఆస్పత్రి ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

తరగతులు ప్రారంభం

నల్లగొండ రూరల్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పొందిన విద్యార్థినులకు సోమవారం నుంచి తరగతులు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన శ్యాం తెలిపారు. సోమవారం ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరియంటేషన్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దేవవాణి, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, రాజారాం, రవిచంద్ర, నరసింహ రాజు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్ : ది నకిరేకల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాశం నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మన్నెం నగేష్, కార్యదర్శిగా కొత్త వీరారెడ్డి, కోశాధికారిగా కనుకుంట్ల మంగమ్మ, సహాయ కార్యదర్శిగా యానాల లింగారెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పి.వెంకటనారాయణ, ఎం.రాములు, సీహెచ్ సత్యనారాయణలు వ్యవహరించారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా నరేందర్ గౌడ్

మునుగోడు: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా మునుగోడు పట్టణానికి చెందిన మాదగోని నరేందర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి సోమవారం నరేందర్‌గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు.

ముందస్తు అరెస్ట్.. విడుదల

మర్రిగూడ : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సచివాలయ ముట్టడికి వెళ్లకుండా పలు విద్యార్థి సంఘాల నాయకులను మర్రిగూడ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్ ఉన్నారు.

ఆలయానికి వితరణ

చిట్యాల: చిన్నకాపర్తి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయానికి సుమారుగా పన్నెండు వేల రూపాయల విలువ గల విద్యుత్ ఎలక్ట్రికల్ సామగ్రిని ఆ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చొల్లేటి సాయిరాం సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, ఉపాధ్యక్షుడు నందిపాటి మహేష్, మాజీ ఉప సర్పంచ్‌లు రమేష్, శ్రీను పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి చేయూత

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కప్పల వెంకన్న ఇటీవల మృతి చెందాడు. సోమవారం నేరడ గ్రామంలో వెంకన్న చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వెంకన్న పిల్లలకు చదువులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఫొటో,వీడియోగ్రాఫర్స్ అధ్యక్షుడిగా కృష్ణయ్య

రామగిరి (నల్లగొండ): ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పసుపులేటి కృష్ణయ్యను సోమవారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల కమిటీ సభ్యులు మరి ఏలియాస్, పున్న రామకృష్ణ, వేణుమాధవ్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, జయరాం, బయన్న, మహమ్మద్ అస్లాం, శ్రీమన్నారాయణ, సంజీవ పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు అందుకున్న నర్సింహ

నాంపల్లి : ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు గడిచిన సందర్భంగా నాంపల్లి మండలంలోని చిట్టంపహడ్ గ్రామానికి చెందిన సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఋషిపాక నర్సింహ దళితరత్న అవార్డు అందజేశారు. ఇటీవల రవీంద్రభారతిలో జరిగిన సంఘం ఆవిర్భావ వేడుకల్లో నర్సింహకు రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న అవార్డు అందజేశారు.

కార్గో సేవలు ప్రారంభం

నాంపల్లి : ఆర్టీసీ కార్గో సేవలను మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ యువ కేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, జిల్లా రీజినల్ సేల్స్ టీం లీడర్ కే.శ్యాంసుందర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట విజయలక్ష్మీ ప్రింటర్స్‌లో కార్గో సర్వీసు కేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, దేవరకొండ ప్రాంత సేల్స్ టీం లీడర్స్ కామిశెట్టి యాదయ్య, మణితేజ, అంజి, బామల్ల బాబు, కామిశెట్టి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతుల వెల్లువ

నల్లగొండ: ప్రభుత్వమే రైతులకు నేరుగా ఎరువులు అమ్మాలని కోరుతూ సోమవారం మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రలో కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అవసరమైన ఎరువులను సరసమైన ధరలకు అందజేయాలని, క్రిమిసంహారక మందులు, అగ్రికల్చర్ ఆఫీసర్లు సిఫారసు చేసిన మేరకు వాడాలని రైతుల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సీహెచ్.గురవయ్య, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యక్షుడు ఎ.దశరథ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి అవసరాలు తీర్చాలని..

నల్లగొండ రూరల్: మండలంలోని నర్సింగ్‌బట్లలో ఏఎంఆర్‌పీ బ్రిడ్జి కింద ఉన్న లీకేజీ వాటర్‌తో గంగదేవి చెరువును నింపే మోటార్‌కు మరమ్మతు చేయించి ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చాలని యువజన సంఘం నాయకులు సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని..

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో గల దశమి, హిండస్ రసాయన పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా రసాయన కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు గోలి మహేష్, కూరాకుల సురేష్, చెరుకు నాగేష్‌లు సోమవారం నల్లగొండలోని గ్రీవెన్స్ డేలో కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న రసాయన పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరారు.



చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో వినతి పత్రం అందజేస్తున్న తేరట్‌పల్లి వాసులు

కట్టంగూర్‌లో 6 దరఖాస్తులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆరు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీఓ సన్ని అబ్రహం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 3 దరఖాస్తులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మూడు దరఖాస్తులు వచ్చాయి. అందులో రెండు రెవెన్యూ, ఒకటి పంచాయతీరాజ్‌కు సంబంధించినవి. కార్యక్రమంలో తహసీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చినమునయ్య, ఎంపీఓ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఆక్రమించుకుంటున్నారని..

చండూరు : తమకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామ నిరుపేద కుటుంబాలు సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమం జరిగే ప్రదేశంలో నిరసన తెలిపారు. అనంతరం తమ భూములకు హద్దులు చూపించాలని కోరుతూ తహసీల్దారు రాములుకు వినతి పత్రాలు అందించారు.

మట్టి తరలింపు అరికట్టాలని..

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని బి.వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టులో భాగంగా ఎడమ, కుడి కాలువ నిర్మాణంలో బయటకు తీసిన మట్టి అక్రమంగా తరలిస్తున్నారని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో తహసీల్దార్ వెంకటేశ్వరావుకు ఫిర్యాదు చేశారు. మట్టి తరలింపును అరికట్టాలని కోరారు.

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 11వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, 20వ వార్డు కౌన్సిలర్ చెవుగోని రాములమ్మసైదులుగౌడ్ సోమవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీ ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, వివిధ వార్డుల కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి గాజుల సుకన్య, బానోతు వెంకన్న, చెవుగోని రజిత, పన్నాల రాఘవరెడ్డి, యానాల లింగారెడ్డి, లింగాల వెంకన్న యాసా కరుణాకర్‌రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, యాసారపు వెంకన్న, బండపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న కౌన్సిలర్లు

ఆలయంలో హోమం

నార్కట్‌పల్లి : గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో 7 రోజులు నిర్వహించే సుదర్శన యాగసహిత రుద్ర యాగాన్ని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే, ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డికి వేద పండితులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జేరిపోతుల భారత్, బింగి కొండయ్య పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా అంగన్‌వాడీల్లో బోధన



చిట్యాల: వెలిమినేడులో ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్‌లు, చిన్నారులు

రామగిరి(నల్లగొండ): అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధన చేస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత తెలిపారు. ఈ నెల 15 నుంచి 20 వరకు జరిగే అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని తిప్పర్తి, మామిడాల, సర్వారం, ఇండ్లూరు, గోదోరిగూడెం, యాపలగూడెం, ఆరెగూడెం, ఎల్లమ్మగూడెం, సిలార్‌మియాగూడెం, మర్రిగూడెంలలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తిప్పర్తి అంగన్‌వాడీ కేంద్రం నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

అమ్మమాట–అంగన్‌వాడి బాట

చిట్యాల: మండలంలోని చిట్యాల, వెలిమినేడు, ఉరుమడ్ల, పిట్టంపల్లి, వట్టిమర్తి, తాళ్ళవెల్లెంల గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట–అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్‌లు, చిన్నారులు, తల్లులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో ర్యాలీలు నిర్వహించారు. దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, అండాలు, పద్మ, సవిత, ధనలక్ష్మీ, పరమేశ్వరి, అంజమ్మ, లలిత, ధనలక్ష్మీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులు

నకిరేకల్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యాలయాల్లో అభ్యుద భావాలపై దాడులు పెంచుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. నకిరేకల్‌లో కేఆర్ విజ్ఞాన కేంద్రంలో సోమవారం మూడో రోజు జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుంభంపాటి శంకర్, కావ్య, లక్ష్మణ్, సైదా రమేష్, వెంకటేష్, జగన్, జగదీష్, వీరన్న, సంపత్, నవదీప్, చందు, నవీన్, యశస్వీ, భాను పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

నాంపల్లి : దామెర ప్రభుత్వ పాఠశాలలో ఏకం యూఎస్ఏ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద రాజశేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బలుసుల నాగరాణి, మాజీ సర్పంచ్ దామెర యాదయ్య, ఉపాధ్యాయులు బత్తుల యాదయ్య, వెంకటరమణ, జ్యోతి, గురిజ మహేష్, శిరీష, బుడిగపాక రవి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల, నర్సింహపురం, గోరెంకలపల్లి, మర్రూర్ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నకిరేకల్ లయన్స్ క్లబ్, నవ్య క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిచేపల్లి ప్రకాష్‌రావు, నవ్యక్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, ప్రతినిధులు రఘునమ్మ, సూర్యచంద్రరావు, కృష్ణమూర్తి, రాంమోహన్‌రావు, తక్కలపల్లి ప్రభాకర్‌రావు, మునిందర్‌రావు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో వసతుల కల్పనకు ఏర్పాట్లు

సాక్షి ఎఫెక్ట్..

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ ఆదర్శ పాఠశాలలో వసతుల కల్పనకు అధికార యంత్రాంగం కదిలింది. పాఠశాలలో కనీస వసతులైన నీటి వసతి, వంటగది తదితర సౌకర్యాలు లేకపోవడంపై సాక్షి పత్రికలో వచ్చిన కథనాలతో జిల్లా అధికారులు స్పందించారు. పంచాయతీరాజ్ డీఈ కొండయ్య సోమవారం పాఠశాలను సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపికైన ఈ పాఠశాలలో జేసీబీలను తెప్పించి ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. పాఠశాలలో నీటి వసతి కోసం ప్రత్యేక పైప్‌లైన్ వేయించారు. మిషన్ భగీరథ నీటిని నిల్వ చేసుకునేందుకు సంపుల నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. డీఈ వెంట ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగమణి, ఆర్‌డబ్ల్యూస్ ఈఏ మౌనిక తదితరులు ఉన్నారు.

వార్డెన్లను బదిలీ చేయాలని వినతి

నల్లగొండ: దీర్ఘకాలం ఒకేచోట పనిచేస్తున్న వసతి గృహాల వార్డెన్లను వెంటనే బదిలీ చేయాలని కోరుతూ ఎస్సీఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ సోమవారం హైదరాబాద్‌లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట బాకీ తరుణ్, కొండేటి నరేష్ కుమార్, అలంపల్లి కొండన్న, రఘులు ఉన్నారు.

కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం

నల్లగొండ రూరల్ : కొత్త క్రిమినల్ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు త్వరలో జిల్లా కేంద్రంలో వర్క్‌షాప్ నిర్వహిస్తామని న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షుడు గూడూర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చొక్కల్ల నాగరాజు అన్నారు. సోమవారం న్యాయవాది పరిషత్ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా మల్లె వెంకట్‌రమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక న్యాయవాద పరిషత్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మేరెడ్డి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. సమావేశంలో రాష్‌ప్రసాద్, అంజిరెడ్డి, జి.రాము, మంజునాథ్, మల్లేష్‌యాదవ్, కందిబండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన మల్లె వెంకట్ రమేష్‌ను సన్మానించారు.



అధ్యక్షుడిని సన్మానిస్తున్న న్యాయవాదులు

ఆరు గ్యారంటీల అమలులో విఫలం

నల్లగొండ టూటౌన్: ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ అని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చిన తర్వాత షరతుల విధిస్తూ రైతాంగాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. స్థానిక మంత్రి తన అనుచరులకు లబ్ధి చేకూర్చడానికే పట్టణం మీదుగా బైపాస్ రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. రోడ్డును రద్దు చేసేందుకు తీర్మానం చేసి కేంద్ర మంత్రికి పంపిస్తున్నామన్నారు. హామీల అమలుకు పోరాడేందుకు మరో తీర్మానం చేసినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పల్లెబోయిన శ్యాంసుందర్, బండారు ప్రసాద్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పిల్లి రామరాజుయాదవ్, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, లాలునాయక్, పెరిక మునికుమార్, రావెల్ల కాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

బీజేపీలో చేరిక

బహుజన సమాజ్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింత శివరామకృష్ణ సోమవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామకృష్ణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : విలీన గ్రామాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇచ్చి కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం 14వ వార్డు మర్రిగూడలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ నిధులు రూ.54 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైయినేజీ నిర్మాణ పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గతంలో నల్లగొండ పట్టణంలో మెయిన్ రోడ్లు వేశారు తప్ప వార్డులు, కాలనీల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. మంత్రి కోమటిరెడ్డి చొరవతో కేంద్ర ప్రభుత్వం నల్లగొండకు బైపాస్ రోడ్డు మంజూరు చేస్తే కొందరు అనవసరంగా రాజకీయం చేయడం తగదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వల్ల నష్టపోయే వారికి తగిన పరిహారం ఇస్తామని మంత్రి ఇప్పటికే ప్రకటించినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ బొజ్జ శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, గురిజ వెంకన్నగౌడ్, భాస్కర్ గౌడ్, పబ్బు సాయి తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

మునుగోడు: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ సోమవారం పలువురు అంగన్‌వాడీ సిబ్బంది మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ జీఓ నెంబర్ 10 రద్దు చేయడంతోపాటు వీఆర్ఎస్ సౌకర్యం కల్పించి, రిటైర్మెంట్ పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయంలోని ఉద్యోగికి అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, కె.రజిత, శోభ, సువర్ణ, విజయలక్ష్మి, విగ్నేశ్వరి, సులోచన, శారద తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ధర్నా



నల్లగొండ రూరల్ : ధర్నా చేస్తున్న కార్మికులు

నల్లగొండ రూరల్: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం నల్లగొండ మండల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో ప్రత్యేక అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ, ఇరిగి ఎల్లేష్, వడ్డేగాని యాదయ్య, దున్న అనిల్‌కుమార్, పెరిక రాంబాబు, మేకల నరసింహ, ఉప్పునూతల శ్రీశైలం పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాలో యూనియన్ మండల అధ్యక్షుడు పల్లేటి హరికృష్ణ, నాంపల్లి నరేష్, గాదెపాక మరిమయ్య, వెంకటయ్య, ఎల్లయ్య, భిక్షమయ్య, రాములమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ అధికారికి వినతి

నల్లగొండ టౌన్ : జిల్లాలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బి.దస్రూనాయక్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాయని, అర్హత లేని అధ్యాపకులతో విద్యాబోధన చేయిస్తున్నారని ఆరోపించారు. వారి వెంట నారపాక అంజి తదితరులు ఉన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నాంపల్లి : ముష్టిపల్లి, పసునూర్, కస్తూరిబాగాంధీ పాఠశాలలు, దామెర, నాంపల్లి, మహ్మదాపురం, గట్టుమల్లేపల్లి పాఠశాలల్లో ఉపాధ్యాయులకు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. గేర నర్సింహ, జింకల సత్యనారాయణ, పల్లేటి వెంకటయ్య, కొమ్ము నరేష్, రంజాన్, యాదయ్య, శ్రీనివాస్, రవి, సైదులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, టీ.నర్సింహమూర్తి కే.శ్రీనివాస్, వరలక్ష్మీ, సైదమ్మ, తిరుమలయ్య, రవీందర్, వేణుగోపాల్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మర్రిగూడ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అందజేశారు. జమాల్‌పురి శ్రీనివాస్‌కు రూ.42వేలు, జమాల్‌పురి సరితకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాస నీలిమాచంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించాలి

నార్కట్‌పల్లి : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగం, బి వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తికి ఈ బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోనకు అదనంగా 50 బస్సులు కేటాయించి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్‌కుమార్, అక్బర్, సైదులు, లక్ష్మి, నరసయ్య, వెంపటి శ్రీనివాస్, సత్యం, అనంతరెడ్డి, నాగయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

లింక్‌రోడ్లను అభివృద్ధి చేయాలి

కేతేపల్లి: లింక్‌రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. సోమవారం కేతేపల్లిలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, కోట లింగయ్య, ఏళ్ళ అశోక్‌రెడ్డి, గాదె సత్తిరెడ్డి, శ్రీపతి వెంకన్న, భాగ్యమ్మ, వంగూరి వెంకన్న పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నల్లగొండ టౌన్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కార్మికులను ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. నూనె రామస్వామి, కేఎస్‌రెడ్డి, దోటి వెంకన్న, ఎండీ సయీద్, నూనె వెంకటేశ్వర్లు, దోనకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెన్షనర్ల నిరసన



నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

నల్లగొండ టూటౌన్ : పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ) వెంటనే విడుదల చేయాలని, రెండవ పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ నారాయణరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ టీచర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, ఎస్‌జీపీటీపీ జిల్లా అధ్యక్షుడు దాడి భాస్కర్‌రెడ్డి, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య, కుకుడాల గోవర్ధన్, వనం వాణిశ్రీ, ఎస్.యాదయ్య, బి.రాఘవరెడ్డి, జి.రాములు, రమణారెడ్డి, కోడి మల్లయ్య, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

నల్లగొండ క్రైం: ఈ నెల 17న మొహర్రం పండుగను ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి కోరారు. సోమవారం నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వాహకులు, మత పెద్దలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పండుగ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ వి.శంకర్, తాహెరుభాయ్, బషీర్, హన్ను, పర్వేజ్, యూసఫ్ పాల్గొన్నారు.

బెల్టు షాపులకు మద్యం అమ్మితే చర్యలు

చండూరు : వైన్స్ షాపుల యజమానులు బెల్టు షాపులకు మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. చండూరు సర్కిల్ పరిధిలోని మద్యం వ్యాపారులతో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్టు షాపులకు మద్యం అమ్మితే వైన్స్ యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో సీఐ వెంకటయ్య, ఎస్ఐలు సురేష్, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, మద్యం షాపుల యాజమానులు బోయపల్లి రాజు, కుంభం సత్యనారాయణ, లింగస్వామి ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మునికుమార్

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పెరిక మునికుమార్ సోమవారం బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, ఇతర సీనియర్ నాయకుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సీనియర్ నేత గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, పిల్లి రామరాజుయాదవ్, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, పోతెపాక సాంబయ్య, చింత ముత్యాల్ రావు, నకిరేకంటి మొగులయ్య పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల ఊరేగింపు



కట్టంగూర్‌లో పీర్లను ఊరేగిస్తున్న నిర్వాహకులు

కట్టంగూర్ : మొహర్రం పండుగను పురస్కరించుకుని కట్టంగూర్, బొల్లేపల్లి, ఈదులూరు, అయిటిపాములతోపాటు పలు గ్రామాల్లో సోమవారం పీర్లను ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు కానుకలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో రెండు రోజులుగా మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నిర్వాహకుడు బండి హన్మంతు, ఎండీ.గౌస్, సయ్యద్, వడ్డె నరేష్, పగిళ్ల గిరి, లపంగి రాములు, పల్లెటి కృష్ణయ్య, వడ్డె విజయ్, వడ్డె ప్రశాంత్, లోకేష్, లపంగి మురళి పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద నిర్మూలించాలి

చండూరు : మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల బెడద నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మంచుకొండ సంజయ్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించారు. కుక్కలు అనేక మందిని గాయపర్చుతున్నాయని తెలిపారు.

వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ చండూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకటరెడ్డి పలు గ్రామాల ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ దీపక్ కుమార్‌కు వినతి పత్రం అందించారు.